క్లుప్తంగా

ఎమ్మెల్సీ పరామర్శ



జోగయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ రామారావు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధి 18 వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్నాయకులు తండ్రి జోగయ్య ఇటీవల మరణించారు. దీంతో జగన్నాయకులు కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు మంగళవారం పరామర్శించారు. జోగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

శ్యామలమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

కవిటి: లండారిపుట్టుగ పంచాయతీ పొందూరుపుట్టుగ గ్రామదేవత శ్యామలమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు మంగళవారం శంకుస్థాపన చేశారు. 40 కుటుంబాలు మాత్రమే ఉన్న ఈ గ్రామంలో ఆలయాన్ని రూ.20 లక్షల వ్యయంతో నిర్మాణం చేసేందుకు పూనుకున్నారు. శ్రమదానం, ఆర్థికసాయంతో ఆలయాన్ని నిర్మించాలని సంకల్పించారు.

ముగిసిన గ్రామదేవత ఉత్సవాలు



గ్రామదేవతను ఊరేగిస్తున్న దృశ్యం

మందస: వీరగున్నమ్మపురంలోని పోలపోలమ్మతల్లి ఉత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ఈ నెల తొమ్మిదో తేదీన సంబరాలు ఆరంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా రోజూ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చివరి రోజున మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ, ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాలిగాం పంచాయతీ వీరభద్రలో జరుగుతున్న గ్రామదేవత శ్రీపాలపోలమ్మతల్లి ఉత్సవాల్లో కూడా మంత్రి పాల్గొన్నారు.

బొడ్డేపల్లి విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన



స్థల పరిశీలనలో తిలక్, దువ్వాడ వాణి తదితరులు

టెక్కలి: దివంగత మాజీ ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నాయకులు ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో తెంబూరు రోడ్ జంక్షన్ వద్ద మంగళవారం స్థల పరిశీలన చేశారు. రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి, నందిగాం ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, నాయకులు సత్తారు సత్యం, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, సర్పంచ్‌లు జి.మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, కె.కామేష్, డి.కామన్న, పి.సుధాకర్, ఏ.రాహుల్‌కుమార్, బి.శ్రీను, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

పశుబీమాపై సమీక్ష



సమీక్షలో పాల్గొన్న వెటర్నరీ అసిస్టెంట్లు

కోటబొమ్మాళి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ పశుబీమాపై స్థానిక పశువైద్య కేంద్రంలో వెటర్నరీ అసిస్టెంట్లతో కోటబొమ్మాళి ఏడీ మంద జగన్నాథం మంగళవారం సమీక్ష నిర్వహించారు. జీవాల గుర్తింపు, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు ప్రీమియం చెల్లింపుపై చర్చించారు. వెటర్నరీ సిబ్బంది ఎస్.శాంతారావు, వెలమల భానోజీరావు, కోట ధర్మారావు పాల్గొన్నారు.

16న మెగా రక్తదాన శిబిరం

టెక్కలి: ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఈ నెల 16వ తేదీన టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సబ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ రోజు ఉదయం పది గంటల నుంచి నిర్వహించే శిబిరంలో యువతీ, యువకులు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఉత్సాహంగా జేవీకే కిట్ల పంపిణీ



వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లి కిట్లను అందజేస్తున్న నాయకులు



కోటబొమ్మాళి: ప్రకాష్‌నగర్‌కాలనీ బీసీ పాఠశాలలో కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కాళ్ల సంజీవరావు, తదితరులు



కోటబొమ్మాళి: సీతన్నపేటలో జేవీకే కిట్లను అందజేస్తున్న ఎంపీటీసీ సభ్యుడు కె.శ్రీనివాసరెడ్డి



ఇచ్ఛాపురం రూరల్: కిట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ



సోంపేట: కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు యశోద

వజ్రపుకొత్తూరు రూరల్: జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ రెండో రోజైన మంగళవారం కూడా పలు పాఠశాలల్లో కొనసాగింది. నగరంపల్లి, గరుడబద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జరిగిన కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు బమ్మిడి మోహన్‌రావు, సర్పంచ్ గూడ గిరిజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం కండ్రా వార్డు ఒడియా ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుకలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సర్పంచ్ నర్తు ప్రసాద్, హెచ్‌ఎం భాస్కర్‌పాడి, సురేష్ పాడి, ఎస్ఎంసీ చైర్మన్ గౌరి బెహరా పాల్గొన్నారు.
- సోంపేట: లక్కవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కిట్ల పంపిణీ జరిగింది. జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, విద్యాకమిటీ చైర్మన్ బీన కృష్ణారావు, ప్రధానోపాధ్యాయులు బల్ల హరికృష్ణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



సంక్షేమ బ్రోచర్‌ను అందజేస్తున్న సాయిరాజ్

- సమన్వయకర్త సాయిరాజ్
- సోంపేటలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

సోంపేట: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోంపేట మేజర్ పంచాయతీ సచివాలయం -1 పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కుటుంబానికి చేకూరిన లబ్ధిని తెలియజేసి బుక్‌లెట్లు అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాయిరాజ్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ నిరంతరం పని చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చారని చెప్పారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకపోతే సమస్యను తెలుసుకొని ..పరిష్కరించి లబ్ధి చేకూరేలా చూస్తున్నామన్నారు. సీఎం జగన్‌కు ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి, వైస్ ఎంపీపీ రేగు ప్రేమ, ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్, పార్టీ నాయకులు బీన ఢిల్లీరావు, మల్లా వెంకటరమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం

- మండల సమావేశంలో ఎంపీపీ ఉమ



మాట్లాడుతున్న ఎంపీపీ ఉమ

కోటబొమ్మాళి: ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు రోణంకి ఉమ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉమ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు సమస్యలను ప్రస్తావించారు. వంశధార కాలువలో పూడికలు తొలగించాలని చిన్నసాన ఎంపీటీసీ సభ్యుడు సంబాళ్ల రాజశేఖర్, సర్పంచ్‌లు బమ్మిడి గణపతి, ఎస్.వి.రమణ తదితరులు కోరారు. మంచినీటి సరఫరాపై కొత్తపేట సర్పంచ్ ఆర్.సావిత్రి ప్రస్తావించగా.. పారిశుద్ధ్యానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ కాళ్ల సంజీవరావు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, ఎంపీడీవో ఎస్.రాజేశ్వరమ్మ, తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, పశుసంవర్థకశాఖ ఏడీ మంద లోకనాథం, డ్వామా జేఈ హరిప్రసాద్ పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం చేరువ

- వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి



సంక్షేమాన్ని వివరిస్తున్న దువ్వాడ వాణి

సంతబొమ్మాళి: అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరువ చేస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి అన్నారు. మలగాం పంచాయతీ కుమ్ముందవానిపేట, బొడ్డువానిపేట, గొర్జింగివానిపేట గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వస్తున్న వినతులు, సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వెనువెంటనే పరిష్కరించారు. రాజకీయలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంత రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, పార్టీ నాయకులు ఎం.అప్పారావు, ఎస్.భీమారావు, పి.మేనకేతనరెడ్డి, సురాడ వెంకటేష్, కొండయ్య, పి.రామకష్ణ, ఎస్.రామిరెడ్డి పాల్గొన్నారు.

నవరత్నాలను పాఠ్యాంశంగా చేర్చడంపై హర్షం

టెక్కలి: యూపీపీఎస్ సర్వీసు కమిషన్ పరీక్షల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నవరత్నాల పథకాలను పాఠ్యాంశంగా చేర్చడం ఎంతో హర్షనీయమని మేధావుల ఫోరం అధ్యక్షుడు జి.వి.రెడ్డి మాస్టారు అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. దేశానికే ఆదర్శవంతంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలను అమలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

పాఠశాల బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించాలి

ఇచ్ఛాపురం: ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోవాలని ఎంవీఐ టి.దుర్గా ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇచ్ఛాపురం ఎంవీ ఆధ్వర్యంలో ఐదు మండలాల్లోని ప్రైవేటు పాఠశాలలకు చెందిన 25 బస్సులు తప్పని సరిగా ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. లేనిచో బస్‌లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే అనుభవం ఉన్న డ్రైవర్లనే యాజమాన్యాలు నియమించుకోవాలన్నారు.

విత్తనాల పంపిణీ ప్రారంభం



విత్తనాలతో రైతులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ ఐదో వార్డు తాళ్లబద్ర సచివాలయం పరిధిలో విత్తనాల పంపిణీని మంగళవారం చేపట్టారు. సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్బీకే అధికారులు సూచించారు. వార్డు కౌన్సిలర్ కర్రి మాధవరావు, బమ్మిడి శశికుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలతో విద్యా వికాసం



అవగాహన కల్పిస్తున్న ధనలక్ష్మి

వజ్రపుకొత్తూరు: చిన్నారుల విద్యా వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు తోడ్పాటు అందిస్తున్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి అన్నారు. పాతటెక్కలిలో మంగళవారం జనభాగీరధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించడానికి అంగన్‌వాడీలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి మహిళలకు సూచించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని మెప్మా కార్యాలయంలో మహిళా సంఘాలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల కోసం ప్రభుత్వ అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, రుణమాఫీ, వైఎస్సార్ చేయూత పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళాసంఘ సభ్యులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్నవారికి సంక్షేమ పథాలు అందేలా చూడాలని ఆర్పీలకు సూచించారు. మెప్మా సీఎంఎం జానకీరామారావు, సీవోలు బాలరాజు, సంతోష్, 14, 17 వార్డులకు చెందిన జ్ఞానేశ్వరి, స్రవంతి, మహిళా సంఘసభ్యులు పాల్గొన్నారు.

ఉద్దానంతో విడదీయరాని బంధం

- బిలాయ్‌నగర్ ఎమ్మెల్యే దేవేంద్ర యాదవ్



మంత్రి అప్పలరాజును కలిసిన దేవేంద్ర యాదవ్

కాశీబుగ్గ: చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బిలాయి ప్రాంతంతో శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంతానికి దశాబ్దాల కాలంగా విడదీయరాని బంధం ఉందని బిలాయ్‌నగర్ ఎమ్మెల్యే దేవేంద్ర యాదవ్ అన్నారు. వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లిలో జరిగిన గ్రామ సంబరాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన కాశీబుగ్గలో విలేకరులతో మంగళవారం మాట్లాడారు. ఉద్దాన ప్రాంతంలో తొలిసారిగా పర్యటించిన సందర్భం ఎంతో అనుభూతిని ఇచ్చిందన్నారు. తీర ప్రాంతంలో మత్స్యకారులతో మాట్లాడిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ఉద్దాన ప్రాంతంలో రైతుల శ్రమ చాలా విలువైనదని.. వారి కష్టానికి తగిన ప్రతిఫలం దొరకాలన్నారు. ఈ ప్రాంత చైతన్య ఉద్యమ చరిత్ర తెలుసుకున్నానని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పలాస నుంచి బిలాయి ప్రాంతానికి ప్రత్యేక రైలు ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. ఉద్దాన ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు ఏర్పాటుకు ప్రయత్నిస్తానన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయవచ్చునని అభిప్రాయపడ్డారు. అనంతరం రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరు ప్రాంతాల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేద్దామని మాట్లాడుకున్నారు. ఆయన వెంట భిలాయి కార్పొరేటర్ లక్ష్మీపతి రాజు, చత్తీస్‌ఘడ్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి లండ చైతన్య, ఏపీ అగ్రికల్చర్ డైరెక్టర్ మల్లా రవికుమార్, దాసరి నాగమణి, డి.రమణ, కొల్లా రాజు, మాజీ కార్పొరేటర్ రాజు, ఉద్దాన ప్రాంత మేధావుల ఫోరం అధ్యక్షులు లండ రుద్రమూర్తి, కొండప్ప వెంకట్రావు ఉన్నారు.

ఘనంగా అమ్మవారికి చల్లదనం



ఇచ్ఛాపురం రూరల్: పూర్ణాటకంలో అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు

కాశీబుగ్గ: మున్సిపాలిటీలోని 21వ వార్డులో వెలసిన మహేశ్వరమ్మ అమ్మవారి చల్లదన మహోత్సవాన్ని కమిటీ సభ్యులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు ముర్రాటలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం సుమారు 1200 మంది భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.

- ఇచ్ఛాపురం రూరల్: గ్రామదేవతలకు ప్రియమైన చల్లదన ఉత్సవాలు మంగళవారం మండలంలో అంబరాన్ని తాకాయి. సహజ ఫలాల నైవేద్యాలతో భక్తులు గ్రామ దేవతలకు మేళతాళాల మధ్య మొక్కుబడులు తీర్చుకున్నారు. బూర్జపాడు, కేశుపురం, సన్యాసిపుట్టుగ, పూర్ణాటకం, ధర్మపురం గ్రామాల్లో ఉత్సవాలు జరిగాయి.

వ్యవసాయానికి ప్రాధాన్యం

కంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. పురుషోత్తపురం రైతుభరోసా కేంద్రం పరిధిలో బురదపాడు గ్రామరైతు పైల పురుషోత్తం రెడ్డికి ఆర్బీకే సీహెచ్‌సీ గ్రూపు ద్వారా రూ. 15 లక్షల విలువైన ట్రాక్టర్, వ్యవసాయ పనిముట్లను 40 శాతం సబ్సిడీతో ప్రభుత్వం మంజూరు చేయగా.. వాటిని దేవదాస్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, స్థానిక సర్పంచ్ పైల తులసి, ఆర్బీకే చైర్మన్ లడ్డు కేశవపాత్రో, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, స్థానిక నాయకుడు పైల త్రినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న దేవదాస్‌రెడ్డి

నీటి ప్రాజెక్టు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి, ఇంజినీరింగ్ అధికారులు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ ప్రజలకు మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఏఐఐబీ నిధులతో చేపట్టిన నీటి ప్రాజెక్టు పనులను పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనివాసరావు, ఈఈ సుగుణాకర్‌రావు మంగళవారం పరిశీలించారు. బాహుదానదిలో నిర్మాణం చేస్తున్న ఊటబావుల పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మితో కలిసి సందర్శించారు. ఇప్పటికే ఊటబావుల నిర్మాణాలు సగం పూర్తయినట్టు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. నదిలో నీటి మట్టానికి 30 అడుగుల లోతులో చేపడుతున్న మూడు ఊటబావులకు స్వచ్ఛమైన నీటిని మళ్లించేందుకు అవసరమైన నీటి నమూనాలు సేకరించి పరీక్షలకు పంపిస్తున్నామన్నారు. నమూనా ఫలితాలు వచ్చిన తరువాత మిగిలిన పనులను పూర్తి చేస్తామని ఇంజినీరింగ్ అధికారులు వెల్లడిరాచరు. పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్, ఒకోట వార్డు కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్, మున్సిపల్ ఏఈలు కామేష్, పృధ్వి ఉన్నారు.

ఘనంగా భగవతీ అమ్మవారి వార్షికోత్సవం



బెంకిలిలో అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

సోంపేట: జింకిభద్ర గ్రామ పంచాయతీ పరిధిలోని భగవతీ అమ్మవారి దేవాలయ వార్షికోత్సవాన్ని ఉపాధిహామీ పథకం వేతనదారుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేతనదారులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే బెంకిలి గ్రామంలో గ్రామ దేవతలు బైరోడమ్మ, బాయి దుర్గమ్మ, కనక దుర్గమ్మ, సందిపోలమ్మ చల్లదన మహోత్సవాన్ని వేతనదారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ నిమ్మన దాస్, ఎంపీడీవో బెందాళం వెంకటరమణ, జింకిభద్ర, బెంకిలి సర్పంచ్‌లు తామాడ పద్మావతి, పిరియా దేవిక పూజల్లో పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి సాయం



రామారావుకు సాయం అందజేస్తున్న దృశ్యం

కవిటి: కొమ్ముపుట్టుగకు చెందిన సంగీత కళాకారుడు బైరెడ్ల రామారావు బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కవిటి కేంద్రంగా పనిచేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఆర్థికంగా ఆదుకోవడానికి ముందుకొచ్చారు. పది వేల రూపాయలను సేకరించారు. ఈ మొత్తాన్ని రామారావుకు హెల్పింగ్ హ్యాండ్స్‌సంస్థ ప్రతినిధులు పి.శేఖర్, ఎస్‌జీఎఫ్ సభ్యురాలు బైరెడ్ల కుసుమ సమక్షంలో మంగళవారం అందజేశారు.

టెక్కలి రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫాం పనులు



పనులు జరుగుతున్న దృశ్యం

టెక్కలి: టెక్కలి రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫాం ఆధునికీకరణ పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకూ ప్లాట్‌ఫాం లోతుగా ఉండడంతో రైలు ఎక్కే, దిగే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతుండేవారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. ప్లాట్‌ఫాంను బాగు చేస్తుండడంతో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి.